ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:137

# దేవుని శక్తి

## (The Power Of God)

అ॥కా 1:8, "అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినపుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశముల యందటను భూదిగంతముల వరకు, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను".

దీనిని గూర్చి దేవుని ప్రవక్త ఏమిచెప్పాడో విందాము:

ఈదినమున మనము దేవుని శక్తి విషయములలో తప్పు భావనను కలిగియున్నాము. శక్తి అనగా జయించుట, కీడుకు ప్రతిగా మేలు చేయుట, అదే నిజమైన శక్తి. నీ శత్రువును ప్రేమించగలగటం, నీకు చెడు చేసేవారికి నీవు తిరిగి మేలు చేయుట. అది నిజమైన శక్తి: అది దేవుని శక్తి (మత్తయి 5:44–48).

వెర్రివారు సంకెళ్ళను తెంచగలరు. కాని తన హృదయమునుండి చెడుకు ప్రతిగా మంచి చేయుట ఒక నిజమైన మనిషి వలన జరుగును. ఏదో మత సంబంధమైన విధిగా కాదు, కాని తన హృదయమునుండియే.

మీకు తెలుసా, ప్రజలకు శక్తి కావాలి, మరియు నిజానికి శక్తి అనగా ఏమిటో వారికి తెలియదు. చూశారా? కాని దానితో ఏమివెళుతుందో నిజానికి వారికి తెలియదు. పైకి వెళ్ళే మార్గము ఎల్లప్పుడు క్రిందికి వెళ్ళుటయే.

నీకు శక్తి కావలసియున్నచో, నీవు ఎంత తగ్గించు కొనగలవో చూచుకో (మత్తయి 11:28–30:1 పేతురు 5:5–6). నీవు లోకసంబంధమైన ఆలోచనా విధానమునుండి వేరుకావాలి, మరియు నిన్ను నీవు దేవుని ఎదుట తగ్గించుకోవాలి. శబ్దము చేస్తూ భవనము అంతటా పరుగెత్తే వ్యక్తికంటే, అప్పుడు నీవు ఎక్కువ శక్తిని కలిగియుంటావు. కారణము నిన్ను నీవు జయించకలిగియున్నావు. మరియు నిన్ను నీవు క్రీస్తుకు అర్పించుకొని, ఆయన ముందు నిన్ను నీవు తగ్గించుకొన్నావు (యాకోబు 4:10). అది నిజమైన శక్తి,

ఒక తగ్గించుకొన్న సంఘమును నాకు చూపండి. నిజముగా తగ్గించుకొనుట, తలబిరుసుగానున్న సంఘముకాదు, కాని తియ్యని ఒక దీనమైనసంఘము. దేవుని దయను పొంది దేవుని శక్తి దానిలో కలిగియున్న ఒక సంఘమును నేను మీకు చూపిస్తాను. అది నిజము. దాని కొరకు దీనత్వము, దేవుని యందు మనలను మనము తగ్గించుకొనుట మరియు మన ద్వారా దేవుడు పనిచేయునట్లు అనుమతించుట అవసరము. ఎక్కువ

శబ్దము మనము చేయవలసిన పనిలేదు. కొన్నిసార్లు, ఒక వ్యవసాయదారుడు చెప్పినట్లుగా, అతడు తన పొలమునకు తన వాగన్ ( సరుకులను మోయు మోటారు వాహనము)తో వెళ్ళినపుడు, అది ప్రతిసారి రోడ్డుమీద బుదుపులను గుద్దినపుడు అది పటపటమని శబ్దమును చేస్తూ వెళ్ళేది. కాని అతడు తిరిగి వచ్చేటప్పుడు అవే బుదుపులను అతడు గుద్దినపుడు, ఆబండి ఏవిధమైన శబ్దమును చేయలేదు, కారణము అది మంచివస్తువులతో నింపబడియున్నది. కాబట్టి అది నిజమని నేను నమ్ముచున్నాను. అలాగే మనము దేవుని యొక్క మంచి విషయములతో నింపబడినప్పుడు, అప్పుడు ఆత్మ యొక్క ఫలము మన ద్వారా తెలియబడుతుంది. (గలతీ 5:22).

ఇప్పుడు సహోదరి, సహోదరులారా, నేను మిమ్మును ఒకటి అడుగగోరుచున్నాను. దేవుని ఆత్మచేత మనము తిరిగి జన్మించినట్లైతే.. దేవుడు చిన్న బలహీనమైన భాగములను మరియు పెద్ద బలమైన భాగములను కలిగియుండలేదు. ఆయన అంతాకలిపి దేవుడైయున్నాడు. నీలో చాలినంతగా నీవు దేవునిని కలిగియున్నట్లైతే, చివరకు అది కేవలము ఒక నీడయైయుంటుంది, ఒక క్రొత్తభూమిని చేయుటకు ఆశక్తి చాలును. ఒక క్రొత్తచంద్రుణ్ణి మరియు ఒక క్రొత్తక్రమమును చేయుటకు ఆశక్తి చాలును. అది దేవుడై యున్నాడు. అది బలమైనది. మరియు ఇప్పుడే ప్రతి విశ్వాసిలో నిత్యజీవమైయున్నది, అది నీలో యున్న దేవుని ఆత్మయైయున్నది. చనిపోయిన వ్యక్తిని బ్రతికించుటకు ఆశక్తి చాలును, ఆశక్తి రోగులను బాగుచేస్తుంది, అది నక్షత్రములను వాటి స్థానములో వుంచుతుంది, కాని అది ఒక నియమము ద్వారా నడుపబడుచున్నది, అది నీలోవున్న ఆత్మయైయున్నది. మీరు దేవుని కుమారులు మరియు కుమార్తెలైయున్నారు. ఇప్పుడు నీలోవున్న అదే ఆత్మ, పునరుద్ధానదినమున నిన్ను లేపుతుంది (రోమా 8:11).

దానికి ఒక నియమము లేనియెడల, దేవుని కుమారులు మరియు కుమార్తెలు, వారి కొరకు ఒక ప్రపంచమును సృష్టించుకొని వెళ్ళి దానిలో వారి సొంత జీవితమును జీవిస్తారు. దానిని చేయుటకు నీలో శక్తి వున్నది. నీలో దేవునిశక్తి యొక్క నీడవున్నట్లైతే, నీవు దానిని చేయుటకు శక్తిని కలిగియున్నావు. దేవుడు సర్వశక్తి గలవాడు. నాభావమును చూశారా? నీలో వున్న ఆశక్తి ఆకార్యమును చేస్తుంది... నీవు ఒక ప్రపంచమును ఉనికిలోనికి పలికి దానిలోనికి వెళ్ళి నివశించగలవు. హల్లెలూయ. నీవు అక్కడే వున్నావు..

ఇప్పుడు అదే సంఘములోవున్న శక్తి, కాని అది ఒక నియమముచేత నడిపించబడుచున్నది (ఎఫెసీ 3:20-21), అనియమము ఒక ఆజ్ఞల పట్టీని ఆచరించుటలేదు. అదే విశ్వాస నియమమైయున్నది. యేసు అన్నాడు, “నమ్మువారికి సమస్తము సాధ్యమే”. (మార్కు 11:22-24). నీవు దానిని నమ్మినట్లైతే, నీవు దేనిని నమ్మునట్లు దేవుడు నీ ఆత్మను నడిపిస్తాడో, అదినీదైయున్నది. మీరు విశ్వాసముతో అడుగుపెట్టు ప్రతిస్థలమును మీకిచ్చుచున్నాను

(యెహోషువ 1:3) ఆమెన్. అది నీదైయున్నది: నీవు దానిని స్వతంత్రించుకొంటావు.

ఈ విశ్వాస నియమమునకు తాళపుచెవిని నీవు కనుగొన్నట్లైతే, అది దానిని నీకు తెరుస్తుంది. నా భావమును మీరు చూశారా? ఆశక్తి నడిపించబడుచున్నది. నీవు ఒక దేవుని కుమారుడవైతే, నీవు ఒక దేవునికుమార్తెవైతే, అది నిన్ను ఎన్నడూ విడువదు. అది నీతో ఎల్లప్పుడూ ఉంటుంది. నీవిశ్వాసము దాని నుండి తొలగిపోయినను, అది ఇంకనూ అక్కడ ఉండును.

నీవు రక్షించబడినపుడు, ఈభూమి యొక్క మురికి నుండి పైకిలేచే విశ్వాసమును దేవుడు నీకు ఇచ్చును. నీ విశ్వాసము లోకములోనివాటిని జయిస్తుంది (1 యోహాను 5:4). నీవిశ్వాసమనగా ఏమిటి? నిన్ను ఒక దేవుని కుమారునిగా చేయుటకు, దేవుడు నీలో చేసిన కార్యమే నీవిశ్వాసమైయున్నది. నీవు నీ అబద్ధమును విడిచిపెట్టావు, నీదొంగతనమును విడిచిపెట్టావు, నీత్రాగుడును విడిచిపెట్టావు, కారణము నీవిశ్వాసము దానికిపైగా నిన్ను లేపుచున్నది. ఆమేన్. నీవు దానిని చేయనియెడల, నీకు ఏవిశ్వాసము లేదు. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు". (ఎఫెసీ 2:8-9).

ఎంత విశ్వాసము విడుదలచేయబడుతుందో, అంతశక్తిని నీవు కలిగియున్నావు. కారణము ఆకాశమును మరియు భూమిని తయారు చేసే శక్తి నీలో నివశించుచున్నది. దేవుడు నీలో నివశించుచున్నాడు, మరియు మీరు దేవుని కుమారులు, మరియు కుమార్తెలైయున్నారు. ఆమేన్. అక్కడే నీవు వున్నావు. కాని అది నీవిశ్వాసమైయున్నది. యేసు అన్నాడు, "నీవు విశ్వసించిన ప్రకారము నీకు జరుగును గాక. నీవు నమ్మిన యెడల సమస్తము సాధ్యమే. నీవు ఈ కొండను చూచి ఎత్తబడుము", అని చెప్పి నీమనస్సులో సందేహింపక, నీవు చెప్పినది జరుగునని నీవు నమ్మినట్లైతే, అది తప్పక జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

అదే ఇప్పుడు సంఘముతో వచ్చిన చిక్కు, మనము ప్రతి వ్యాధిని జయించగలము. మనలో ఆశక్తి వున్నది. మనము దేవుని కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము. ఏదీ మనముందు నిలబడజాలదు. ఒకే విషయము, దానిని నమ్ము ఒక వ్యక్తిని ఆయన కనుగొనగోరుచున్నాడు, దేవుడు ఇదివరకే అతని కొరకు చేసిన కార్యమును నమ్ము ఒక వ్యక్తి, మనము చేయబోవునది కాదు. మనము ఇప్పుడు వున్నట్లుగా చేయునది. మరియు నిత్యమూ జీవించుచున్న ఆత్మ యొక్క సన్నిధి మనతో వున్నది. ఆమేన్. అక్కడే నీవు వున్నావు. దానిని నమ్ముము. నీవు దానిని నమ్మవలసియున్నది. ఆ అడ్డుకట్టను తెరుచుటకు అక్కడ ఏదో వుండవలసియున్నది, నీవులోనికి వెళ్ళిదాని మీద ఉండుటకు దానిని నీకు తెరచును. ఈదినమున మనకు ఏమికావాలి, ఎక్కువ శక్తి కొరకు ప్రార్థించుటకాదు. ఒక క్రొత్త భూమిని చేయుటకు నీలో తగినంత శక్తియున్నది. నీకు కావలసినది ఏమిటంటే, ఆశక్తిని వాడుటకు కావలసిన విశ్వాసము. నీకు కావలసినది ఏమిటంటే ఆజీవమును నడిపించునది, నీవు అలాంటి దైవభక్తి గల జీవితమును జీవించినపుడు, నీవు అప్పుడు

దేవుని ఏది అడిగినను, అది నీకు తెలియును. నీకు దేవునిలో దాని పట్ల నమ్మకమున్నది. మనకు తెలుసు, ఆయన ఆజ్ఞలను మనము పాటించిన యెడల మనము ఆయనతో నడచినయెడల, ఆయన మనకు ఏమంచిదానిని దాయడు.

అదే శక్తి, అదే క్రీస్తు,. హల్లెలూయ. మూలసిద్ధాంతవాదులు, దేవుని శక్తిని నిరాకరించి అది తప్పు అని చెప్పనివ్వండి. కాని అదే శక్తి ప్రపంచమును ఉనికిలోనికి పలికియున్నది. ఇప్పుడు అదే శక్తి పరిశుద్ధాత్మను కలిగియున్న ప్రజలతోయున్నది (హెబ్రీ 11:1-3). అది నిజము. పురుషులు మరియు స్త్రీలు వారు ఏమైయున్నారో అది కనుగొనే సమయము ఇదే. నీవు ఏదో కొంచెము అణగద్రొక్కబడిన వ్యక్తివని, నిన్ను వెనుక దాచిపెట్టుటకు సాతాను ప్రయత్నించుచున్నది. నీవు అది కాదు. మీరు దేవుని కుమారులు మరియు కుమార్తెలైయున్నారు. (గలతీ 4:6-7), దైవత్వము పరలోకములో లేదు, కాని ఇప్పుడు అదినీలో యున్నది (కొలస్సీ 1:27). హల్లెలూయ.

దేవుడు మనిషిలో నివశించును. మరియు మనిషి దేవుని కుమారుడుగా మారును, అది తనలోతాను అతడు కాదు, కాని అతని లోవున్న పరిశుద్ధాత్మయే దేవుడైయున్నాడు. సృష్టికర్త తన సృష్టిలో నివశించుట.

లూథరనులను రక్షించిన అదే పరిశుద్ధాత్మ, మెథడిస్టులను శుద్ధీకరించినది, పెంతెకొస్తువారికి పరిశుద్ధాత్మ బాప్తిస్మమునిచ్చినది. ఇప్పుడు అది యేసుక్రీస్తు రాకడను క్రమములో ఉంచుచున్నది. అప్పుడు అది ఎంతశక్తివంతముగా ఉండునంటే, ఆశరీరము ఈ గుంపు సంఘములోనికి వచ్చి సమాధులలో మిగిలిన వారందరిని ఆకర్షించుతుంది. అప్పుడు ఒక పునరుద్ధానము వుంటుంది. అందుకే పరిశుద్ధాత్మ ఇయ్యబడినది.

పరిశుద్ధాత్మనగా ఏమిటి? మనము లేకుండా వారు సంపూర్ణులు కాలేదు (హెబ్రీ 11:32-40).

దేవుడు నీకొరకు నాకొరకు కనిపెట్టుచున్నాడు. సంఘము నీకొరకు నాకొరకు కనిపెట్టుచున్నది. పుత్రస్వీకార (దత్తత) కాలము, దేవుడు తన సంపూర్ణతను, తన శక్తిని, తన పునరుద్ధానమును మనలో క్రుమ్మరించేకాలము, క్రీస్తు మరియు ఆయన సంఘము ఎంత దగ్గరగా కలిసివుంటారంటే, చివరకు క్రీస్తు దృశ్యమానముగా మన మధ్య ప్రత్యక్షమవుతాడు, మనము మృతులను సహితము లేపుతాము మరియు ఎత్తబడుటలోనికి వెళ్ళిపోతాము (1 థెస్స 4:13-18).

కలతచెందవద్దు. దేవుడు కనిపెట్టుచున్నాడు. దేవుని మర్మము సంఘమునకు బయలుపరుచుటలోనికి ఆయన త్రోసుకొనివచ్చుటకు ప్రయత్నించుచున్నాడు. అదే క్రీస్తు రాకడను మరియు ఆగొప్ప వెయ్యేండ్ల పాలనను ఆపుచున్నది, ఈ గొప్ప సహజాతీతమైన

శక్తి నిజముగా సంఘములో నిర్జీవముగా పడియున్నది. ఓ, క్రైస్తవసంఘము యొక్క శక్తి, అవిశ్వాసమును బట్టి ఈరాత్రి నిర్జీవముగా పడియున్నది.

నీవు శక్తిని కలిగియున్నావు, కాని అది నిర్జీవముగా పడియున్నది. కారణము నీవు దానిని వాడుకొనుటకు భయపడుచున్నావు. చూశారా? శిష్యులు శక్తిని కలిగియున్నారు. కాని వారు దానిని చేయలేకపోతున్నారు (ఆబాలుని స్వస్థపరచలేకపోయారు లూకా 17:20- 21). మీలో ప్రతి ఒక్కరు శక్తిని కలిగియున్నారు. ఈకుంటి ప్రజలు అప్పుడే అక్కడ నుండి లేచి నిలబడుటకు శక్తిని తమలో కలిగియున్నారు. కాన్సర్తో చనిపోవుచున్న మనిషి, లేచినిలబడి నడుచుటకు శక్తిని తనలో కలిగియున్నాడు.

అక్కడ రోగులుగా పడియున్నమీరందరూ శక్తిని కలిగియున్నారు. మీరు శక్తిని కలిగియున్నారు. అది మీకు ఇవ్వబడియున్నది. మీరు పైనుండి శక్తినిపొందెదరు (అ.కా?. 1:8). అదే బైబిలు చెప్పియున్నది.

జాగ్రత్తగా వినండి. 1 కొరింథీ 4:20 చెప్పుచున్నది. దేవుని రాజ్యమనగా ఆయన వాక్యమే శక్తిగా మారినది. మీరు దానిని వ్రాసుకొనగోరినట్లైతే, 1 కొరింథీ 4:20. దేవుని రాజ్యమనగా దేవునియొక్క వాక్యము శక్తిగా మారుటయే. దేవుని రాజ్యమనగా ఏమిటి? అది మీలోనే యున్నది. దేవుని రాజ్యము మీలోనేయున్నది (లూకా 17:20-21). మరియు వాక్యము లోనికి వచ్చినపుడు, ఈ వాక్యము ఏమిచేయుటకు ప్రారంభిస్తుంది? అది శక్తిగా మార్పు చెందుతుంది, అది ఏమిని ఖచ్చితముగా చెప్పబడియున్నదో, ఆరీతిగా చెప్పుటకు చేయును.

“అది ఇలా చెపుతుంది, అది అలా చెపుతుంది” అని నీవు చెప్పలేవు. అలాదానిని పనిచేయించలేవు. అది ఏమిచెప్పినదో దానినే నీవు చెప్పవలసియున్నది. అది ఒక ఒప్పుకోలుయైయున్నది, ఏదో చెప్పుటకాదు, “మంచిది, అది ఇక్కడకొంచెము నునుపు చేయబడియున్నది, నేను ఎక్కువ. జ్ఞానమును కలిగియుంటాను, ఇక్కడ నేను నిలబడియుండుట మంచిదనుకొంటాను”.

నీవు వాక్యముతో నిలబడియుండుము. అది అక్కడేవున్నది. చూశారా? అది దానిని శక్తిగా చేస్తుంది. “యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా వున్నాడు”. యేసు యోహాను 14:12లో చెప్పాడు, “నేను చేయు క్రియలు నాయందు విశ్వసముంచువాడును చేయును”. యోహాను 15:7, “నాయందు మీరును మీయందు నామాటలును నిలిచి యుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపడును”.

సోదరుడా, అదే పునరుద్ధానశక్తి, నీవు దేనినో త్రవ్వి బయటకులాగి ప్రయత్నించుట అని నాభావము కాదు. నిన్ను నీవు విప్పుకొనుము, ఇదిగో అప్పుడు దేవుడు నిన్ను కట్టకట్టి ఎక్కడికో తీసుకొనిపోవును, అక్కడ ఆయనకొరకు జీవించుట కేవలము ఎంత ఆనందమో. అక్కడ ఇతర సంగతులన్నియు పూర్తిగా చనిపోవును చూశారా? ఏమిలేదు, ఏ

కోర్కెయులేదు, క్రీస్తు యేసులో వున్నవారికి ఏశిక్షావిధియులేదు.... ఓ.. లోకములోని పాత సంగతులన్నింటిని నీవు విడిచిపెట్టవలసినపనిలేదు, నీవు దేనినీ విడిచిపెట్టవలసినపనిలేదు.. అవే నిన్ను విడిచిపోవును, అవి అక్కడ ఎంతమాత్రములేవు. అంతే, అవి కేవలము వెళ్ళిపోవును.

ఈచివరిదినములలో బ్రతికింపచేయుశక్తి వచ్చుచున్నది. ఏమిటది? బ్రతికింప చేయుశక్తి సంఘములోనికి వచ్చుచున్నది, మనము సమీపించుచున్న ఈఘడియలో ఆమెను సిద్ధపరచుచున్నది. బ్రతికింపచేయుశక్తి, ఓ, దేవా దానిని పొందుటకు సహాయము చేయుము. దానిని నమ్ముటకు సహాయము చేయుము.

చూశారా, అది నీకేమైనా మేలు చేయబోవుతున్నదా లేదా అనేది నీవు దానిపై తీసుకొనే నీ యొక్క వైఖరిపై అది కేవలము ఆధారపడియున్నది. చూశారా, నీవు దానిని నమ్మవలసియున్నది. నీవు దానిని నమ్మనియెడల, నీకు అది రవ్వంతకూడా మేలు చేయదు.

కాని యదార్థమైయున్నది, ఈచివరి యుగపు ప్రవక్త దేవుని యొద్దనుండి ఒక వర్తమానమును తప్పక తెచ్చుచున్నాడు, అది ఆయన యొక్క రెండవ రాకడను సూచించును. ఆయన వర్తమానము ద్వారా పిల్లల హృదయములు పెంతికొస్తు తండ్రుల వైపు త్రిప్పబడును. మరియు వాక్యపునరుద్ధరణతో దేవుని శక్తి యొక్క పునరుద్ధణవచ్చును.

ఆమె యొక్క వాగ్దాన భూమిలో వున్న ఇశ్రాయేలువలె, సంఘము ఆమె దినమును గుర్తించియుండలేదు. ఆమె అక్కడకు ఎలా వెళ్ళియున్నదో ఆమె ఎరుగదు. ఆమె తనంతట తానుగా అక్కడ ఉంచబడియున్నది. ఎందుచేత? జాతీయశక్తి ఆమెను ఆమెస్థానములో ఉ ంచినది. ఇప్పుడు, నేను ఇక్కడ కొంత చెప్పబోవుచున్నాను. జాతీయశక్తి ఇశ్రాయేలును ఆమె జన్మభూమిలో ఉంచినది. సంస్థల శక్తి సంఘమును ప్రపంచ సంఘముల సమాఖ్యలో ఉ ంచును. కాని దేవుని శక్తి ప్రజలను వధువులోవుంచును. ప్రపంచములోని శక్తులు ఇటువైపు, మరియు ప్రపంచములోని శక్తులు అటువైపు, కాని దేవుని శక్తి పైకివున్నది, దేవుని ఆత్మ, అదే దేవుని వాక్యమైయున్నది. ("నావాక్యము ఆత్మయు జీవమునైయున్నది, ఆవాక్య శక్తి వధువును తనస్థానములో వుంచును, కారణము వాక్యములో ఆమె తనస్థానమును గుర్తించును, అప్పుడు ఆమె క్రీస్తులోయున్నది"). యోహాను 6:63) వాక్యశక్తి ఇశ్రాయేలును తన జన్మభూమిలోనికి త్రోసినది. జాతీయ శక్తులైన సంఘముల సమాఖ్య ప్రతిసంస్థను దానిలోనికి త్రోయును, కాని దేవుని శక్తి, దానిలో నుండి, వధువును మహిమలోనికి లేవనెత్తును.

మనము క్రొత్తనిబంధనను తీసుకొందాము, 2వ తిమోతి 3:1-5, చివరిదినములో సంఘము యధార్థతనుండి విశ్వాసమునుండి తొలగిపోవునని పరిశుద్ధాత్మ మనలను హెచ్చరించియున్నాడు. వారు పైకి భక్తిగల వారివలె యుండియు, ఆనిజమైన దానితో వెళుచున్న నిజమైన శక్తిని వారు తృణీకరింతురు, పైకి భక్తిగల వారివలె కనిపిస్తారు,

కాని దాని శక్తిని మాత్రము తృణీకరిస్తారు. అవునండి. శక్తిలేని మతమును దేవుడు అసహ్యించుకొంటాడు. మరియు ఈదినము ఏమతమైన దానిలో క్రీస్తును కలిగియుండనిచో, అది శక్తిహీనమైయున్నది. కాని ఏమతమైనను ఆయన రక్తము క్రింద క్రీస్తును కలిగియున్నటైతే, దానిలో శక్తివున్నది.. శక్తిలేని మతమును దేవుడు అసహ్యించుకొంటాడు. అది దానిలో శక్తిని కలిగియుండవలెను. అది యదార్ధముగా యుండవలసియుంటుంది. యధార్ధత శక్తిని తెస్తుంది. యదార్ధత నిజమైన ఆరాధనను తెస్తుంది, రూపములు కాదు, కాని నిజమైన శక్తితో కూడిన ఆరాధన, అది నీవు మరణములో నుండి జీవములోనికి దాటియున్నావని ఎరుగుటయే (యోహాను 5:24).

దీనిని మీరు గ్రహించాలని నేను కోరుచున్నాను. సంఘము దేవుని శక్తిలోనికి తన్నుతాను ఎత్తుకొనవలసియున్నది ఎలా? మనము ఇప్పుడు అంతమునకు చాలా సమీపముగా వున్నాము. ఇప్పుడు సంఘమునకు మనము కొంత లోతైన విషయములను నేర్పగలిగే స్థితిలో యున్నామని నేను నమ్ముచున్నాను. ఈ అనుకరించునమ్మకమును ఆమెలో నుండి రుద్దివేసి నిజమైన దానిలోనికి ఆమెను తీసుకొని వెళ్ళవలెను. చూశారా? నీవు ఎరిగిన దానిగా అది వుండవలసియున్నది.

కాబట్టి ఒక మనిషి విశ్వాసముద్వారా జీవిస్తూ, విశ్వాసము ద్వారా నడుస్తున్నప్పుడు (నా భావము విశ్వాసము యొక్క సారము) అతడు పూర్తి ప్రపంచము నుండి వేరైనవాడుగా వుంటాడు, మరియు అతడు క్రీస్తులో నూతన సృష్టిగా మారతాడు. అక్కడ, ఇప్పుడు నీవు వధువు పదార్ధములోనికి వెళ్ళుచున్నారు. దానిభావము, మనలో ప్రతిఒక్కరూ, పాష్టరు మాత్రమే కాదు, పెద్దలు, ధర్మకర్తలు, దానిభావము సంఘమంతయు, ప్రతివ్యక్తి దేవునితో ఒంటరిగా ఒక లోకములో నడువవలసియున్నది. నీవు ఆయన రాజ్యములోనికి బాప్తిస్మము పొందియున్నావు, అక్కడ ఎవ్వరూలేరు కానినీవు మరియు దేవుడు, చూశారా? ఆయన నీకు ఆదేశములను ఇచ్చును. నీవు వాటిని మోసుకొనిపోతావు. ఆయన ఏది చెప్పినను, నీకు అనుమానము అనే ఒకచాయకూడా లేదు, నీవు తిన్నగా ముందుకు నడిచివెళతావు. దేవుడు ఇది నీకు చెప్పినట్లైతే, ఈలోకములో ఎవ్వరూ దానికి మారుగా మాట్లాడలేరు. నీవు అలాగే ముందుకు సాగిపోతావు. ఇప్పుడు నీవు పరిపూర్ణవిశ్వాసములోనికి వచ్చుచున్నావు, పరిపూర్ణమైన సంపూర్ణత, అది ఎన్నడూ తప్పిపోదు. ఆ విశ్వాసము ఎన్నడూ తప్పిపోదు.

***References:***


1. అప్పటినుండి (61-0520) పేరా. 80.
2. నిన్ను నీవు తగ్గించుకొనుము. పేజి. 10-11
3. బండ నుండి నిత్యము ఊరెడి నీరు. పేరా. 146-150-153,15,160.

4. యేసుక్రీస్తు యొక్క దేవత్వము (49-1225). పేరా.80.
5. లాజరు పునరుత్థానము (51-0729 ) 37,
6. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడెను? పేజి13.
7. గుర్తులతో కూడిన ప్రకటన గ్రంథము. పేజి. 13
8. అప్పుడు యేసు వచ్చెను. (57-1213) పేరా. 23
9. యెహోరీవాయిరే (59-0417) పేరా 84.
10. ఏకత్వము. పేరా 186-189.
11. ఇశ్రాయేలు మరియు సంఘము. భాగము. 2. పేరా. 185-186.
12. ఈస్టరు ముద్ర. పేజీ. 35.
13. లవోదికయ సంఘకాలము. జూ.దీ. పేజి. 363
14. నీ దినమును, దాని వర్తమానమును గుర్తించుట. పేరా. 192.
15. క్రీస్తులో సమస్తం ఉన్నవి. పేరా. 68-71.
16. పరిపూర్ణ విశ్వాసము. పేరా. 39,41,114.